RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 44 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7 బుధవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రేణుక ఎల్లమ్మ తల్లి మందిర నిర్మాణానికై స్థల పరిశీలన చేసిన మాధవనంద సరస్వతి



(నగరనిజం) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లికి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన మందిరం కొరకు మంగళవారం తొగుంట పరిధిలోనిరంగం పేట ఆశ్రమ పీఠాధిపతిమాధవనంద సరస్వతి స్థల పరిశీలన చేసి,మందిర నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి గ్రామస్తులకుపలు సూచనలు చేయడం జరిగింది.

## పాకిస్థాన్ కు మద్దతు తెలుపుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి:బీజేపీ శ్రేణులు



(నగర నిజం ) రిపోర్ట్ శ్రీను పాకిస్థాన్ మద్దతుతో గత ఏప్రిల్ నెలలో కాశ్మీర్ లోని పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై మతం అడిగి మరీ కాల్చి చంపిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకునేందుకు యుద్ధప్రాతిపదికన ఒక్కో రకంగా ముందుకు పోతున్న కేంద్రప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల భారతదేశం లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీయులను,ఉగ్రవాదులకు ప్రతేకంగా,పరోక్షంగా మద్దతు తెలుపుతున్న వారు దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించడంతో వారిని త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పోలీసులకు వినతిపత్రం అందించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చి చంపి 26మందిని బలిగొనడం హేయమైన చర్య అని,ఈ సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ సంఘటనతో ప్రపంచ దేశాలన్నీ భారతదేశంకు మద్దతు తెలుపుతూ,ఉగ్రవాదం అంతం కొరకు పాకిస్థాన్ ను అన్ని విధాలుగా దెబ్బ కొట్టేందుకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలపై పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేయడం,యుద్ధం వస్తే అన్నివిధాలుగా సహాయసహకారాలు అందిస్తామని తెలపడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోదూరి నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్,జిల్లా ఓబీసీ సెక్రెటరీ సందీప్ గౌడ్, నల్లంపల్లి మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, బీజెవైయం ప్రెసిడెంట్ సిహెచ్.శ్రీకాంత్,బీజెవైయం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్,బీజెవైయం జనరల్ సెక్రెటరీ బి.రాము మరియు వెంకట్,విఠల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ
- మంచాల పీహెచ్సీలలో సమ్మె నోటీసు అందజేత



ఇబ్రహీంపట్నం, మే 6 (నగరనిజం) : దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు. ఈ నెల 20 న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొంటున్నారని మంగళవారం మంచాల, ఆరుట్ల పీహెచ్సిలలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ... ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు తీసుకొస్తుందన్నారు. కార్మికులు, కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దానికి విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పిస్తేపాలక ప్రభుత్వాలు దానిని అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ నెల 20 తారీకు నాడు దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించడం జరిగిందని, దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ ఏకమై సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మే 20 తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను మండలంలో ఉన్న ప్రతి ఒక్క కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు అమృత, కవిత, రజిత, నవనీత, సంతోష, అలివేలు, అమృత, జ్యోతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి
- ఎలిమినేడులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరమని, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన 5 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఆఫ్ చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యాల పాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చేయూత నిస్తున్నట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేస్తూ ముందుకు పోతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేస్తుందని అన్నారు. పట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదానికి గురైన అనారోగ్యాల పాలైన ఆసుపత్రిలో చేరిన వారు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సమాచారం ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, జంగయ్య, గోపాల్, పట్నం శివశంకర్ మహేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 06(నగర నిజం ):కేంద్ర ప్రభుత్వం,తెలంగాణ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాసు సమక్షంలో బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ ప్రభులుకు వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ...భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థాన్లు,బంగ్లాదేశ్లు బహిష్కరించాలని పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రవాదులు కాశ్మీర్లో పాహల్గామ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగొన్న విషయాన్ని పాకిస్తాన్ తీవ్రవాదులను మట్టి కల్పించే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై ఎప్పుడు లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్య,జిల్లా సీనియర్ నాయకులు మల్లికార్జున్,పురుషోత్తం,రాజశేఖర్,వెంకటేష్,మాసయ్య,మల్లేష్,బాల్ రాజ్,రాజు,హనుమంతు,తరుణ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.ద

## కోయిల్ సాగర్ లో కోకో శిక్షణ తరగతులు ప్రారంభం

- కోకో ఉచిత శిక్షణకు కోయిల్ సాగర్ జడ్పిహెచ్ఎస్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కోన రాజశేఖర్



మే 06,(నగరనిజం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ 14 కోకో శిక్షణ తరగతులను కోయిల్ సాగర్ జెడ్పి హెచ్ ఎస్ హైస్కూల్ ఆవరణలో ప్రారంభించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్,గ్రామ నాయకులు కోకో పోటీలు ప్రారంభించారు.అనంతరం కోన రాజశేఖర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా రూరల్ గ్రామపంచాయతీలకు 10 క్యాంపులు వచ్చుయి.అందులో కోయిల్ సాగర్ గ్రామం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ కోకో పోటీల ఉచిత శిక్షణ తరగతులకు ఎంపిక కావడం మరియు మీకు ఎంతో ఓపికతో ఆట పోటీలు నేర్పించడానికి పి.ఈ.టి కనకప్ప ఉండడం మన పరిసర గ్రామ యువతి యువకుల అదృష్టం అని అన్నారు.కోయిల్ సాగర్,చిన్నరాజమూర్,అడవి అజిలాపూర్ గ్రామాలకు చెందిన 15 సంవత్సరాల లోపల ఉన్న విద్యార్థిని విద్యార్థులు యువకులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆట పోటీల ఉచిత శిక్షణ తరగతుల అవకాశాన్ని వినియోగించుకోవాలని చదువుతోపాటు ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని శారీరక ద్రాడుత్వానికి ఎదుగుదలకు ఉపయోగపడతాయని మీరందరూ కూడా మీ తోటి మిత్రులకు సమాచారం అందించి వారందరికీ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగపడేటట్లు సద్వినియోగం చేసుకునేటట్లు సహకరించాలని జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయిలో , మరియు ఒలంపిక్ స్థాయిలో ఆడడానికి మీకు అవకాశాలు రావాలని మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని అన్నారు.కోయిల్ సాగర్ గ్రామానికి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్,మాధవులు,చందు గౌడ్, కథలయ్య,కుమ్మరి శ్రీను,తాడికొండ ఆంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ శివ గారు. ఖాజా పాషా.పిఈటి కనకప్ప యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ పిల్లలు సక్రమంగా చూసుకోవాలి జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌రావు



మొయినాబాద్, మే 06(నగర నిజం):వయోవృద్ధుల పోషణ, సంక్షేమం చట్టపరంగా వారి వారి పిల్లలే చూసుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసుధన్రావు, రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశాన్ని డాక్టర్ వి.పాండుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసుధన్రావు, రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007, నియమావలి రూల్స్ 2011ను వయోవృద్ధులకు వివరించారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమం చట్టం ప్రతి గ్రామంలోని సీనియర్ సిటిజన్స్కు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డాక్టర్ పాండుగౌడ్ మాట్లాడుతూ ఇండియన్స్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సీనియర్ సిటిజన్స్కు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందరం కలిసి పేద కుటుంబాల ప్రజలకు సహాయం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేయాలని చట్టం 2007 అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సత్తయ్య, సీనియర్ సిటిజన్స్ జిల్లా నాయకులు ఉపేందర్రెడ్డి, మొయినాబాద్ సీనియర్ సిటిజన్స్ నాయకులు అనంతరెడ్డి, భాస్కర్, రమేష్, చంద్రలింగం, సంగరి మల్లేష్, గోపాల్రెడ్డి, మల్లారెడ్డి, కిషన్, రామ్మోహన్, సుగుణాకర్రావు, సయ్యాజీరావు, బల్వంత్రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మొయినాబాద్ రూరల్ అధ్యక్షునిగా చంద్రశేఖర్ రెడ్డి



మొయినాబాద్, మే 06(నగర నిజం):భారతీయ జనతా పార్టీ మొయినాబాద్ రూరల్ అధ్యక్షుడిగా దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందినచంద్రశేఖర్ రెడ్డి ఇటీవల బీజేవైఎం మండల ప్రదాన కార్యదర్శిగా పనిచేశారు. చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఆయన పార్టీకి చేసిన సేవాలను గుర్తించిన అదిష్టానం మొయినాబాద్ రూరల్ అధ్యక్షునిగా నియమించింది. తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షునిగా భాధ్యతలు అప్పజెప్పినందుకు కృతనిశ్చయంతో పనిచేస్తానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## చారిత్రాత్మక పథకాల అమలు సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం

- ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- నియోజకవర్గంలో 800 లకు పైగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,6,(నగర నిజం): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పేదింటి పెద్దగా ఆదుకుంటూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి గజ్వేల్ సమీకృత భవనంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో గజ్వేల్ నియోజకవర్గంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 800 లకు పైగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే చెక్కుల గడువు దగ్గర పడుతున్నందున వెంటనే లబ్ధిదారులు తమ ఖాతాలలో జమ చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ రోజుల్లో పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంతో కష్టం కాగా, దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచు కానుకగా కళ్యాణ లక్ష్మి నిధులు మంజూరి చేసినట్లు గుర్తు చేశారు. అంతేగాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరీ చేస్తుండగా, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పంట రుణమాఫీ, కుల గణన, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, భూభారతి తదితర చారిత్రాత్మక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రవీణ్, శ్రావణ్, సుఖేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సమీర్, నేతలు జహీర్, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, అజహర్, జాకీర్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిపై..శ్రీ రేణుకా మాత ఆశీస్సులు ఉండాలి

- గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుంది
- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ,మే,6,(నగరనిజం): ప్రతి ఒక్కరిపై శ్రీ రేణుకా మాత అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరం కాగా, గ్రామదేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని స్పష్టం చేశారు. పండగ పర్వదినాలలో గ్రామీణ ప్రాంత ఆలయాల వద్ద ఆధ్యాత్మిక భావన వెల్లువిరుస్తుందని, పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కాగా ఆలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రాంతం పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధిగా నిలిచిందని వివరించారు. కాగా మొదటగా స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మామిండ్ల నరేష్ గౌడ్ ,మారగాని మల్లేశం గౌడ్, కుమార్ గౌడ్, చెకిల్లశ్రీనివాస్ గౌడ్, జాల మల్లేశం గౌడ్, కొలిశాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ ,కన్న యాదవ్, గుండు లక్ష్మణ్, చిర్ల కృష్ణ, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# జడ్జి అర్ధం నిఖిషా క్రాంతికుమార్ దంపతులకు ఘన స్వాగతం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే,6,(నగర నిజం): గజ్వేల్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త లయన్ వర్ధం రాజు కోడలు వర్ధం నిఖిషా జడ్జిగా పట్టా పొంది సోమవారం గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు .ఈ సందర్భంగా జడ్జి వర్ధం నిఖిషా క్రాంతి కుమార్ దంపతులకు,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ మ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ,గజ్వేల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ , మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్ర బోస్, జాహుర్, ఇక్బాల్, రాంచెంద్ర చారీ, గాడిపల్లి శ్రీనివాస్, ఇతర ప్రముఖులు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, గజ్వేల్ ముద్దుబిడ్డ ప్రముఖ వ్యాపారవేత్త వర్ధం రాజు పెద్ద కుమారుడు క్రాంతి కుమార్ సతీమణి వర్ధం నికిషా జడ్జిగా పట్టా పొంది గజ్వేల్ కి పేరు తేవడం సంతోషంగా ఉందని జడ్జిగా బాధ్యతలు స్వీకరించి మంచి పేరు సంపాదించాలని, గజ్వేల్ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు, వారి కుటుంబానికి అందరు అభినందనలు తెలిపారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే, 6,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిండ్ల నరేష్ గౌడ్, మారగాని మల్లేశం గౌడ్, చెకిల్ల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.**

# నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్‌కు ఒక సంవత్సరం పూర్తి

- జీవవైవిధ్యానికి శక్తినిచ్చే ప్రణాళిక: ఎనర్జీ ట్రాన్సిషన్



హైదరాబాద్, మే 06, (నగరనిజం న్యూస్ ) యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియాతో భాగస్వామ్యంలో, హైదరాబాద్‌లోని బహదూర్‌పురాలో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో జీవవైవిధ్య పరిరక్షణ మరియు ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్ యొక్క మొదటి ఏడాది పూర్తి చేసుకున్నది. ఈ జూ పార్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతుంది మరియు హైదరాబాద్‌లో అత్యధికంగా సందర్శించబడే ప్రదేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్ట్ 2024 నవంబర్‌లో ప్రారంభమైంది. దీనివల్ల జూ లో పునరుత్పాదక ఇంధన మరియు శుభ్రమైన మొబిలిటీ పరిష్కారాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. గత కొన్ని నెలలుగా, ఈ కార్యక్రమం ద్వారా జూ సిబ్బంది మరియు సందర్శకుల రవాణాకు 13 %జుఎ% బైక్‌లు (పెంపక సంరక్షణ సిబ్బందికి), ఇతర సిబ్బందికి 6 బైక్‌లు, సందర్శకుల కోసం 6 బ్యాటరీ బగ్గీలు అందించబడ్డాయి. అలాగే పార్క్‌లో వివిధ ప్రదేశాల్లో 80 సౌర వీధి దీపాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చర్యల ద్వారా నెహ్రూ జూలాజికల్ పార్క్ పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా నిర్వహించిన హ్యాండోవర్ కార్యక్రమంలో గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ హెడ్ మిస్టర్ పాల్ రాడన్, ఇతర ప్రాజెక్ట్ భాగస్వాములు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ సుస్థిర పరిరక్షణకు కలిగిన ప్రభావాన్ని వారంతా అభినందించారు.ఈ సందర్భంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ %జజుూ% శ్రీమతి రేఖా శ్రీనివాసన్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం జూ యొక్క కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంలో కొంతమేర %ఖ్రీతీఘుఎ% ప్రభావాన్ని చూపుతోంది. నూతన పరిష్కారాల ద్వారా మేము జీవవైవిధ్య పరిరక్షణను మాత్రమే కాదు, సందర్శకుల్లో పర్యావరణ బాధ్యతను కూడా పెంపొందిస్తున్నాం" అన్నారు. గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియా హెడ్ మిసెస్ మమత మాదిరెడ్డి మాట్లాడుతూ, "నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో పునరుత్పాదక ఇంధన, స్వచ్ఛ మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యాపారాలు, సమాజాలు, మరియు భూమికి ఓ ఉజ్వల భవిష్యత్తు సాధించాలనే మా ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది శుభ్రమైన మరియు ధృడమైన పర్యావరణానికి తీసుకెళ్లే మరో అడుగు," అన్నారు.డా. సునీల్ హిరేమత్ డైరెక్టర్, నెహ్రూ జూలాజికల్ పార్క్ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రాం జూ కు వనరుల నిర్వహణ, పరిశోధన మరియు అవగాహన కార్యక్రమాలకు నిధులు సమీకరించడంలో సహాయపడుతుందని తెలిపారు. మరియు మధ్య ఒక అవగాహన ఒప్పందాన్ని మార్పిడి చేసుకున్నారు, తద్వారా దీర్ఘకాలిక సుస్థిరతకు బలమైన నిబద్ధతను వెల్లడించారు.ఈ కార్యక్రమ సమయంలో పాల్గొన్నవారు సౌర శక్తి వ్యవస్థలను, విద్యుత్ మొబిలిటీ సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే జూ టూర్ లో పాల్గొని సుస్థిర జూ నిర్వహణ అంశాలపై చర్చించారు. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని రెండో సంవత్సరంలో, మరిన్ని పరిష్కారాలు (వన్యప్రాణి అంబులెన్స్, రెస్క్యూ వ్యాన్), సౌర ఫెన్సింగ్, మరియు 60-కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను ఏర్పాటుచేయడంపై దృష్టి కేంద్రీకరించనున్నారు, తద్వారా నెహ్రూ జూలాజికల్ పార్క్ మరింత పర్యావరణ-హితమైన ప్రథమంగా నిలుస్తుంది.

# దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ పార్టీ దివాళ

- నైతిక బాధ్యత వహించి రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి
- తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారు
- ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రము
- మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు
- మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైర్



హైదరాబాద్ మే 6 (నగరనిజం న్యూ స్): తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రమని సిఎం రేవంత్ రెడ్డి అనడం సరికాదని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఆయన నాంపల్లిలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా యాలని, లేదా నైతిక బాధ్యత వహించి ఉద్యోగుల డిఎ ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని తెలియజేశారు. 2014 లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29 వేల కోట్లు అని తెలిపారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు అని, ఇప్పటివరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ. లక్షా 30 వేల కోట్లు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్టాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

# తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం తీసుకున్నకవిత

- పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకున్న కవిత
- మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి
- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ మే 6(నగరనిజం న్యూస్ )తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉందిస్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.

# మహా రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సోలిపేట సతీష్ రెడ్డి



దుబ్బాక మండలం , మే,6,(నగర నిజం): రగోతంపల్లి గ్రామంలో జరుగుతున్న మహా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి .ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక మాజీ ఎంపీటీసీ నారాగౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కడిగిన ముత్యం సబితా ఇంద్రారెడ్డి - డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్

- న్యాయం గెలిచిందన్న ఎల్లయ్య
- సబితా ఇంద్రారెడ్డికి సీబీఐ కోర్టు క్లీన్ చీట్ ఇవ్వడం పట్ల హర్షం
- న్యాయస్థానానికి కృతజ్ఞతలు చెప్పిన ఎల్లయ్య ముదిరాజ్




రాజేంద్రనగర్, మే 6(నగరనిజం ప్రతినిధి):ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ నాంపల్లి కోర్టు మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని నిర్దోషిగా ప్రకటించడంతో కడిగిన ముత్యంలా బయటపడ్డారని రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. సబితా ఇంద్రారెడ్డికి న్యాయస్థానంతో న్యాయం గెలిచిందన్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ నాంపల్లి కోర్టు మంగళవారం నాడు సబితా ఇంద్రారెడ్డికి క్లీన్ చీట్ ఇవ్వడం పట్ల చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు.14 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. ఓబులాపురం మైనింగ్ కేసు కు సంబంధించి 14 ఏళ్ల పాటు నాంపల్లి సీబీఐ కోర్టులో సుదీర్ఘ విచారణ జరిగిందని ఆయన చెప్పారు. అయితే చేవెళ్ల నియోజకవర్గంలో మచ్చలేని నేతగా ఎదిగిన దివంగత మాజీ హెూం మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి సతీమణిగా సబితా ఇంద్రారెడ్డి సైతం అదే కోవలో నడుచుకున్నారని ఆయన గుర్తు చేశారు. సబితా ఇంద్రారెడ్డి పై ఎంతో నమ్మకం ఉంచి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆమెను చేవెళ్ల చెల్లెమ్మగా గుర్తించారని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ వివరించారు. సబితా ఇంద్రారెడ్డి పై ఎంతో విశ్వాసం ఉండడం వల్లనే దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి కీలకమైన ఘనుల శాఖను సబితా ఇంద్రారెడ్డికి కట్టబెట్టారని ఆయన అభిప్రాయపడ్డారు. పిలిస్తే పలికే నేతగా ప్రజల హృదయాల్లో నిలిచిన సబితా ఇంద్రారెడ్డి అవినీతికి ఆస్కారం లేకుండా మచ్చలేని నేతగా ఎదిగారని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ చెప్పారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ సబితా ఇంద్రారెడ్డిని తప్పుడు కేసులో ఇరికించిందన్న విషయం బుధవారంనాడు నాంపల్లి సీబీఐ కోర్టు నిర్ధారించిందని ఎల్లయ్య వ్యాఖ్యానించారు. సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయస్థానం క్లీన్ చీట్ ఇవ్వడం పట్ల చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. న్యాయస్థానం తీర్పుతో న్యాయం గెలిచిందని అదేవిధంగా న్యాయస్థానాలపై ప్రజలకు మరింత రెట్టింపు విశ్వాసం ఏర్పడిందని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి నిర్దోషిగా ప్రకటించడం పట్ల ఆయన న్యాయస్థానానికి కృతజ్ఞతలు చెప్పారు.

నగరనిజం

7 బుధవారం,మే,2025

# మృతుల కుటుంబాలకు ఇకపై పొంగులేటి అండ



ఖమ్మం: మే 6, ( నగర నిజం ప్రతినిధి ): తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల ఋణం తీర్చుకోవటానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరో ముందడుగు వేశారు.ఇకపై పాలేరు లో మృతి చెందే నిరుపేద కుటుంబాలకు అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని బావించారు.ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖం లో ఉండే కుటుంబానికి పొంగులేటి అండ గా ఉంటాను అని ముందుకు రావటం నిజం గా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కామ్రేడ్ చింతాజ్ వెంకటాచారి ఆశయాలను సాధిద్దాం

- స్మారక స్థూపాన్ని ఆవిష్కరించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గ వీటి సరళ



ఖమ్మం: మే 6, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు చింతూరు వెంకటాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం నిర్మించిన స్మార్త నూతన స్తూపాన్ని బుగ్గ వీటి సరళ ఆవిష్కరించారు అనంతరం సభ జరిగింది ఈ యొక్క సభకు దాసరి మహేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సభను ఉద్దేశించి బుగ్గ విడి సరళ మాట్లాడుతూ తన జీవితం మొత్తం ఎర్ర జెండా కోసం పనిచేసిన మహా వ్యక్తిని పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు ఎర్రజెండా బాటలో పయనించాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణ బదులు కావాలని ఈ ప్రాంత పార్టీ విస్తరణ కోసం కృషి చేసిన నాయకుడని ఆయనను కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్బీబసీరుద్దీన్ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను దాసరి మహేందర్ మట్టా సుధాకర్ పుసులూరి వీరభద్రం గడుదల వెంకన్న మందడి ఆనందరావు భూక్య వెంకన్న మట్ట కృష్ణారావు మోహన్ రావు నాగయ్య

# మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు 10,000 రూపాయలు అందజేయన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకన్ననిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి నరేష్



ఖమ్మం: మే 6, ( నగర నిజం ప్రతినిధి ):పాలేరు నియోజకవర్గ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన ప్రియతమ నాయకులు పాలేరు నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు" పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మే ఒకటో తారీకు నుండి చనిపోయిన కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు అదేవిధంగా శుభకార్యములకు శీనన్న కానుకగా వస్త్రములు అందజేయడం జరుగుతున్నది.మంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుల కొమ్మూరి నరేష్ హరిషం వ్యక్తం చేశారు

# -ప్రజానేత ప్రకాష్ గౌడ్ - ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్ దేవానంద్ గౌడ్

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఊటుపల్లి నేతలు దేవానంద్ గౌడ్, జగన్, ధీరజ్ గౌడ్, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్




రాజేంద్రనగర్, మే 6(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి వరస విజయాలు సాధిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా నేతగా ఎదిగారని శంషాబాద్ పరిధిలోని లోని ఊటుపల్లి మాజీ ఉప సర్పంచ్ కారింగుల దేవానంద్ గౌడ్ పేర్కొన్నారు. దేవుడి ఆశీస్సులతో ప్రకాష్ గౌడ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కారింగుల దేవానంద్ గౌడ్ తో పాటు స్థానిక ఊటుపల్లి నేతలు తుడుం జగన్, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, టైగర్ కృష్ణ అలియాస్ లాయర్ అయిలబోయిన కృష్ణ యాదవ్, శశి గౌడ్ తదితర నేతలు మైలార్దేవ్పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు దేవానంద్ గౌడ్ తో పాటు నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఉప సర్పంచ్ దేవానంద్ గౌడ్.... మచ్చలేని నేతగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎదిగిన ప్రకాష్ గౌడ్ ప్రజల ఆశీస్సులతో వరుసగా విజయాలు సాధిస్తుండడం అభినందనీయం అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు పర్యాయాలు ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్యనే ఉంటున్న ప్రకాష్ గౌడ్ కు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవానంద్ గౌడ్ ఆకాంక్షించారు.

# నర్కూడ వద్ద రెడీమిక్స్ వాహనం బీభత్సం

- అదుపుతప్పి బైకును ఢీ కొట్టిన రెడీమిక్స్ వాహనం
- అర్జున్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి
- మృతుడు మొయినాబాద్ (మం) నాగిరెడ్డిపల్లి వాసిగా గుర్తించిన పోలీసులు
- డ్రైవర్ కు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు





రాజేంద్రనగర్, మే 6(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద ఓ రెడీమిక్స్ వాహనం బీభత్సం సృష్టించింది. ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టి వ్యక్తి ఉసురు తీసింది. మృతుడు మొయినాబాద్ మండలం లోని నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన అర్జున్ గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన నర్కూడ స్కూల్ వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... గంగపాక అర్జున్ (50) అనే వ్యక్తి మంగళవారం నాడు నాగిరెడ్డి గూడ గ్రామం నుండి బైక్ (నంబర్ టీఎస్ 07, ఈజెడ్ 8029) పై ఏదో పని నిమిత్తం శంషాబాద్ కు బయలుదేరాడు. అయితే శంషాబాద్ మండలంలోని నర్కూడ ప్రభుత్వ స్కూల్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న రెడీమిక్స్ సిమెంట్ వాహనం (నెంబర్ ఏఎస్ఓ1, డిడి 7904) అదుపుతప్పి బైకు పైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న అర్జున్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ప్రమాదానికి కారకుడైన రెడీమిక్స్ వాహనం డ్రైవర్ ను స్థానికులు చితక బాది పోలీసులకు అప్పగించారు. అర్జున్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు.... మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత




చౌటుప్పల్ మే 6 (నగర నిజం): చౌటుప్పల మున్సిపల్ లక్కారం కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి, లక్కారం, లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం లలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిన 11 చెక్కులను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు మోగదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బొంగు జంగయ్య గౌడ్,కోయడ సైదులు గౌడ్, బాబా షరీఫ్, బత్తుల విప్లగౌడ్,అన్ను భాయ్, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్ గౌడ్,ఊదరి నరసింహ, బండమీద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించాలి -మంత్రి జూపల్లి కృష్ణారావు-

- అందాల పోటీల నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి
- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అందాల సుందరీమణులకు స్వాగతం పలకాలని అధికారులకు దిశా నిర్దేశం
- విమానాశ్రయంలో భద్రతపై అధికారులతో సమీక్షించిన మంత్రి జూపల్లి




రాజేంద్రనగర్, మే6(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నందున ప్రపంచ దేశాల నుండి హైదరాబాద్ కు తరలివస్తున్న అందాల భామలకు విమానాశ్రయంలో తెలంగాణ సాంప్రదాయ పద్ధతి లో స్వాగతం పలకాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.విమానాశ్రయంలో స్వాగత ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ వేదికగా జరగబోతున్న అందాల పోటీలకు ప్రపంచ దేశాల నుండి సుందరీ మణులు రాష్ట్ర రాజధానికి తరలివస్తున్న నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నాడు టూరిజం శాఖ అధికారుల బృందంతో కలిసి శంషాబాద్ విమానాశ్రయాన్ని సందర్శించారు. ఈ మేరకు విమానాశ్రయంలో స్వాగతం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.... అధికారుల బృందంతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అందాల పోటీల కోసం ప్రపంచ దేశాల నుండి హైదరాబాద్ నగరానికి తరలివచ్చిన పలువురు సుందరిమణులకు మంత్రి జూపల్లి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. మరోవైపుఅదే సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేసిన మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో మార్లే లీల్ సర్వాంతేస్ తో మంత్రి జూపల్లి భేటీ అయ్యారు అయ్యారు.తెలంగాణలోని వారసత్వ, చారిత్రక కట్టడాలను సందర్శించాలని వారిని కోరారు.

- విమానాశ్రయంలో భద్రతపై అధికారులతో జూపల్లి సమీక్ష

మరోవైపు ప్రపంచ దేశాల నుండి హైదరాబాద్ నగరానికి తరలివస్తున్న సోదరీమణులకు స్వాగత ఏర్పాట్ల విషయంలో విమానాశ్రయం అధికారులతో కలిసి టూరిజం శాఖ అధికారులు కోఆర్డినేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా అతిథులకు స్వాగతం పలకాలని అధికారులకు సూచించారు. మరోవైపు అందాల పోటీలకు ప్రపంచ దేశాల నుండి సుందరిమణులు నగరానికి తరలివస్తున్న నేపథ్యంలో పోలీసులు, సిఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందితో భద్రత విషయాలపై మంత్రి జూపల్లి సమీక్షించారు.

# ఏబీసీడీ డ్యాన్స్ స్టూడియోలో యోగా తరగతులు ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : పిల్లల శారీరక, మానసిక శ్రేయస్సుకు వ్యాయామం, యోగా చాలా ముఖ్యమైనవని అవి ఓర్పు, వశ్యత, ఏకాగ్రత, స్వీయ నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడతాయని ఏబీసీడీ డాన్స్ స్టూడియో యోగా నిర్వహకులు కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం ఏబీసీడీ డ్యాన్స్ స్టూడియోలో తరగతుల క్రమం తప్పకుండా ఆటలు, తరగతులు నిర్వహించబడుతున్నాయని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇవి ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన విద్యార్థులను ఆత్మ స్థైర్యాన్ని పెంచడంలో సహాయపడతాయని అన్నారు. పిల్లలు సమ్మర్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటిదగ్గర ఉంటూ ఫోన్, టీవీ చూసుకుంటూ సమయాన్ని వృధాగా చేయకుండా డాన్స్ క్లాసులో సమ్మర్ హాలిడేస్ లో భరతనాట్యం, కూచిపూడి, వంటి నృత్యాలు పిల్లలకి సమ్మర్ క్యాంపు ఏబిసిడి డాన్స్ స్టూడియోలో నేర్పించడం జరుగుతుందన్నారు. చుట్టు పక్కల గ్రామాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకి చదువుతోపాటు ఇతర ఆక్టివిటీస్ కూడా ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో ఏబీసీడి డ్యాన్స్ మాస్టర్ ముత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డికి క్లీన్ చిట్‌తో శంషాబాద్ లో గులాబీ శ్రేణుల సంబరాలు

- అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టిన బీఆర్ఎస్ నేతలు



రాజేంద్రనగర్, మే 6(నగరనిజం ప్రతినిధి):ఓబులాపురం మైన్స్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి క్లీన్ చీట్ ఇవ్వడంతో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో గులాబీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం రాత్రి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఓబులాపురం మైన్స్ కేసులో 14 ఏళ్ల పాటు సుదీర్ఘకాలంగా విచారణ ఎదుర్కొన్న మాజీ హోంమంత్రి, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని నిర్దోషిగా ప్రకటిస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం నాడు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో శంషాబాద్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు బాణా సంచా కాల్చి స్వీట్లు ఖర్చు పెట్టారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి జిందాబాద్.... న్యాయం గెలిచింది అంటూ గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గులాబీ పార్టీ సీనియర్ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, రాచమల్ల జయసింహ, కే. శంకర్ రెడ్డి, కే చక్రధర్ రెడ్డి, చిన్నగండు రాజేందర్, మడపతి పరమేశ్వరి నరేందర్, మంచర్ల హరికృష్ణ, చిన్న గండు భాస్కర్,ఆర్. కే రమేష్, చిన్నగండు భాస్కర్, రాఘవేందర్ రెడ్డి తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన మండల అధ్యక్షులు విజయ్‌కు సన్మానం



ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : యాచారం మండల నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ లను బీజేపీ శ్రేణులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... మండలంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకునేందుకు అడుగులు వేయాలని కోరారు. పార్టీని ముందుకు తీసుకుపోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు విజయ నాయక్ మాట్లాడుతూ... పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసేలా కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు, ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విక్రమ్, నరసింహ, నాగేష్, నాగరాజు, దయాకర్, సురేష్, మధుకర్, నందు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మే సత్యనారాయణ జన్మదిన వేడుకలు.

- గజమాలతో శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యువ నాయకులు శివచారి,ఉమా మహేష్



షాద్నగర్ ప్రతినిధి మే 6 నగర నిజం షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ యువనేత ఎమ్మే సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ యువ నాయకులు శివ చారి, ఉమా మహేష్ భారీ క్రేన్ సహాయంతో గజమాలను వేసి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి ఆయన అభిమానులు భారీగా తరలివచ్చారు. పలువురు ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కదల శ్రీశైలం, శివచారి, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, చంద్రకాంత్, ఒడ్డే మహేష్, సాగర్, తదితరులు ఉన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు

- నిందితుల వద్ద నుండి 76,400/- సీజ్ చేయడం జరిగింది
- నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిల్ స్వాధీనం : చేర్యాల సిఐ శ్రీనివాస్.



మెదక్ బ్యూరో/నగర నిజం: **నిందితుల వివరాలు**

1 కమల్ల శ్రీనివాస్ తండ్రి రాములు, నివాసం చేర్యాల పట్టణం
2 కూరపాటి శివప్రసాద్ తండ్రి రాజన్న, గ్రామం రామవరం మండలం అక్కన్నపేట
3 నర్ర చంద్రబాబు తండ్రి నర్సయ్య, నివాసం చేర్యాల
4 ఎల్ల నవీన్ కుమార్ తండ్రి అంజయ్య, నివాసం చేర్యాల

చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ చేర్యాల పట్టణం చెరువు సమీపంలో పై నిందితులు కలసి ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 76,400 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లో, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పై నిందితులు పై నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుంది మరికొంతమంది నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఐపీఎల్ బెట్టింగ్ గ్యాంబ్లింగ్ పేకాట తదితర చట్ట వ్యతిరేకత కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో గాని పట్టణంలో కానీ ఎవరైనా పేకాట గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా చేర్యాల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎల్. శ్రీను చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్చేర్యాల ప్రొఫెషనల్ ఎస్ఐ సమత హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పిల్లల చేతిలో మన దేశ భవిష్యత్తు దాగి ఉంది



మెదక్, 06మే పిల్లల చేతిలో మన దేశ భవిష్యత్తు దాగి ఉంది చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉందితొలి ఒడి అమ్మ ఒడి. మలిఒడి అంగన్వాడి బడి అంగన్వాడి సెంటర్స్ లలో క్రమశిక్షణ ఉన్నత విలువలు కలిగిన విద్య మీ సొంతం ఎడ్యుకేషన్ వాలంటరీ కార్యక్రమంలో టెక్ ఎఫ్ఎంసి ఇంటర్నేషనల్ ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ వారి సేవలు అభినందనీయం మంత్రి సీతక్కమనోహరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్లో ఫ్రీ ప్రైమరీ యాన్యువల్ డే గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం చిన్నపిల్లలకు క్రమశిక్షణ నైతిక విలువలు, కూడిన విద్యా బోధన అంగన్వాడి సెంటర్స్ తోనే సాధ్యపడుతుందనిపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలిపారు. మనోరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి ఫ్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ శర్మని సభలో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు ,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, డి డబ్ల్యుఓ హైమావతి, ఎలక్షన్ రెడ్డి జెడి విశా లాక్షి, సంబంధిత ఐసిడిఎస్ సిడిపివోలు, అంగన్వాడి టీచర్లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాలు, చార్టర్లను పరిశీలించారు. అనంతరం టెక్నిప్ ఎఫ్ఎంసీ ఇండియా సంస్థ స్పాన్సర్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెమోంటోలను మంత్రి అందించారు . ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చుకొని అంగన్వాడీలను మరింత ప్రోత్సహించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అందరికీ స్పాన్సర్షిప్ తో ముందుకు వచ్చినటెక్ ఎఫ్ఎంసి (ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ) అభినందనలు తెలిపారు. పిల్లల సృజనాత్మకత, వెలికి తీసి వారి ప్రతిభా పాట వాళ్లకు పదును బెట్టి తయారుచేసిన ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుంది మంత్రి సీతక్క తెలిపారు. పిల్లలకు ఆడుతూ, పాడుతూ పిల్లల విద్యా బోధన పిల్లలు అంతర్ సౌందర్యం బాహ్య సౌందర్యం కలిగి ఉండటం గొప్ప విశేషంమొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు చిన్నప్పటినుండి క్రమశిక్షణ ఉన్నత విలువలు గలన విద్యాబోధన అందించాలన్నారు పిల్లలను అంగన్వాడీలలో చేర్పించండని, వారికి కార్పొరేట్ ఫ్రీ స్కూల్లకు దీటుగా తమ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా చదువు చెప్పించడానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో 57 రకాల ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీల కోసం బెంచీలు, అవసరమైన పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా చిన్నారులకు అవసరమైన పోషకాహారం కోసం సైంటిస్ట్ల చేత బాలంమృతం తయారు చేయిస్తున్నాం అన్నారు. అంతే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణ తదితర వాటిని కల్పిస్తున్నారు. తమ ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్స్ లలో పిల్లలనుక్రమశిక్షణ నేర్పిస్తూ నాణ్యమైన పోషకాహారం అందిస్తూ అన్ని రంగాలలో వారు అద్భుతంగా రానిస్తుంటే ఆనందం వెలకట్టలేదని చెప్పారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలో రూపుదిద్దుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు అంగన్వాడి టీచర్స్కు గతంలో ఎన్నడు లేని విధంగా నెల రోజులు సెలవులు మంజూరు చేశామని వారికున్న డిమాండ్ల సాధనకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు పిల్లలు శారీరక ఎదుగుదల మానసిక పరివర్తత నైతిక విలువలతో సత్ప్రవర్తన గలిగిన వారీగా తీర్చిదిద్దాలని తెలిపారు. బాలామృతం అధిక పోషక విలువలతో కూడిన వాటిని అందించడానికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంత్రివర్యులకు పూల బొకేతో స్వాగతం పలికారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం –గుణాత్మక విద్య , ఫ్రీ ప్రైమరీ యాక్టివిటీ సమర్థవంతంగా అమలు అవ్వాలనిఅంగన్వాడి సెంటర్స్ లలో మంచి టీచింగ్ చిన్న పిల్లలకు టేబుల్స్ లెర్నింగ్ నెంబర్స్ ఆల్ఫాబెట్స్ ఇవన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ టీచర్స్ కు ఒక మంచి కార్యక్రమాన్ని వారికి ఇస్తున్నామని టెన్త్ పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు . పోషకాహార రహిత అంగన్వాడి సెంటర్ల గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపట్టాలన్నారుఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున అంగన్వాడీ టీచర్స్ కు ఎఫ్ఎంసీ టెక్ వాలంటీర్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ భుజంగరావు, ఆర్డీవో జై చంద్ర రెడ్డి, బి డబ్ల్యు, సిడిపిఓ, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, మన రవదిస్తే సుభాష్ గౌడ్, మనోహరాబాద్ డిప్యూటీ తాసిల్దార్, ఆర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్, అంగన్వాడి సూపర్వైజర్లు, మనోహరాబాద్ ఎంపీ ఓ, సెక్రటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

- కొనుగోలు కేంద్రా పరిశీలనలో డిఆర్ఓ ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు
- కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు.



మెదక్ బ్యూరో: నగర నిజం : చేగుంట మండలంలోని ఫ్యాక్స్ , ఐకెపి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు పరిశీలించారు. ధాన్యాన్ని, రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని . లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. . రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై ఆర్విఎం ఆస్పత్రి ఆవరణలో మహిళలు అవగాహన కార్యక్రమం

- రక్షణా గా నిలుస్తున్న గజ్వేల్ షీటీమ్ బృందం
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు




ములుగు మండలం, మే,6,(నగర నిజం): లక్ష్మణపల్లి ఆర్విఎం ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన ములుగు ఏఎస్ఐ అండాలు, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్ ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది విజయ్, కనకయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ తూప్రాన్ మండల పార్టీ బీజేపీ అధ్యక్షుడుగా మాజీ సర్పంచ్ పిట్ల పోచయ్య.



మెదక్ బ్యూరో/ నగర నిజం:తూప్రాన్:: మెదక్ జిల్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియామక మాత్రం అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుబీజేపీ ఉమ్మడి మెదక్ జిల్లా భేరి శంకర్ ముదిరాజ్, మెదక్ జిల్లా అధ్యక్షులు అల్లస్ మల్లేష్ గౌడ్,కలకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ మాజీ బీజేపీ అధ్యశులు నాగుల పల్లి సిద్ధిరాములు యాదవ్, ఇస్లాంపూర్ వెంకన్న బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- కూలీల పని దినాలు 200 రోజులకు పెంచాలి
- రోజువారి కూలీ కనీసం రూ.600 కేటాయించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- ఎల్లమ్మతండాలో ఉపాధి కూలీల సందర్శన




ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం) : ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. మంగళవారం మంచాల మండల పరిధిలోని ఎల్లమ్మతండా గ్రామంలో సీపీఐ(ఎం) బృందం ఉపాధి కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల్లో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి కూలీలను ఉద్దేశించి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... కొన్ని గ్రామాలలో ఉపాధి పనులు లేక కూలీలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గ్రామాల్లో నేటికీ ఉపాధి పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో టెంటు, మంచినీటి సౌకర్యం, కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతివారం క్రమం తప్పకుండా ప్లే స్లిప్పులు ఇవ్వాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీల నుండి పని ప్రదేశాల్లో త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా బిల్లులు ఎప్పటికప్పుడు మంజూరు చేయాలని కోరారు. పారా, గడ్డపార, పనిముట్లను కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు బడ్జెట్ తగ్గించడం సరైంది కాదన్నారు. నూతనంగా జాబ్ కార్డులను పంపిణీ చేయాలన్నారు. ఉపాధి కూలీలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అన్ని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ ధర్నాకు సీపీఎం పార్టీ పూర్తి మద్దపు ఇస్తుందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, కందుకూరి జగన్, ఏర్పుల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, పి జగన్, రావుల జంగయ్య, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గతాన్ని నెమరేసుకొని... ఆనందం పంచుకొని

- 25 ఏండ్ల కలయిక... అవధుల్లేని ఆనందం
- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 2000 – 01 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పేరిట ఇబ్రహీంపట్నం మండల సమీపంలోని ఓ రిసార్ట్ లో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. ముందుగా మహాత్మా సావిత్రిభాయి చిత్రపటానికి పూలేకు ఘన నివాళి అర్పించారు. ఆత్మీయ సమ్మేళనంలో నాటి 12 మంది ఉపాధ్యాయులు హాజరై మాట్లాడారు... విద్యార్థులంతా ఒక్కొక్కరూ ఒక్కో రంగంలో సెటిల్ అవ్వడం, స్థిరపడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అప్పటి క్రమశిక్షణ నేడు విద్యార్థుల జీవితంలో స్థిరపడటానికి ఉపయోగపడిందని గుర్తు చేశారు. అన్నింటికీ మించిన బంధం స్నేహబంధం ఒక్కటేనని, కులమాతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి మెలిసి ఉండాలని చెప్పారు. ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యా వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి, వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువద్దన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఓకేచోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులకు జ్ఞాపికలు అందజేసీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆపదలో ఉన్న తోటి స్నేహితుడు రవీందర్ కు ఆర్థిక సాయం అందజేశారు. ఆత్మీయ సమ్మేళనంలో సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ సక్రనాయక్, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, రఘుమోహన్, చారీ, రామచంద్రారెడ్డి, పూర్వ విద్యార్థులు కందుకూరి ధనరాజ్, శంకర్, హరీకుమార్, శ్రీకాంత్, జంగయ్య, మహేందర్, మల్లేశ్, శేకర్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- అర్హులకు రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరు చేయాలి
- ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- బీఆర్ఎస్ హయంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం
- తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్, మాజీ వార్డు సభ్యురాలు కొండ్రు స్వప్న శ్రీనివాస్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని వారు జోస్యం చెప్పారు.

# ప్రతి ఒక్కరూ విధిగా ఎల్ఐసీని కలిగి ఉండాలి

- ఎల్ఐసీ పాలసీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేష్



ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ విధిగా ఎల్ఐసీ పాలసీని కలిగి ఉండాలని ఎల్ఐసీ పాలసీ డెవలప్మెంట్ ఆఫీసర్ పెండ్యాల వెంకటేష్ పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పోలే యాదయ్య ఆకస్మికంగా మరణించాడు. బాధిత యాదయ్య కుటుంబానికి ఎల్ఐసీ ఏజెంట్ దంతుక రమేష్ ఆధ్వర్యంలో రూ.16 లక్షల విలువ గల డెత్ క్లైమ్ పేమెంట్ డాక్యుమెంటును మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇతను కట్టిన పాలసీకి జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ యాదయ్య కుటుంబానికి భరోసాగా నిలిచింది. అనంతరం పెండ్యాల వెంకటేష్ మాట్లాడుతూ... ఆపద సమయంలో ఎల్ఐసీ పాలసీ కొండంత అండగా నిలుస్తుందని చెప్పారు. ఆపద సమయాల్లో ఎల్ఐసీ పాలసీ ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఎల్ఐసీ పాలసీతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి ఒక్కరూ విధిగా ఎల్ఐసీ పాలసీని పొందాలని సూచించారు. ఎల్ఐసీ పాలసీ కట్టుకుంటే అన్ని విధాలా సహాయ,సహకారాలు పొందవచ్చునని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఐసీ పాలసీ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ ఎంపీటీసీ మోరుగు శివలీల రమేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మే 6 ( నగరనిజం ) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం తూకం వేసి రైతులను మోసం చేయొద్దన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 భోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏ – గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ – గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు చెప్పారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ జనరంజక పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొనసాగుతున్న ప్రజాపాలనను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. సంక్షేమాన్ని అడ్డుకుంటున్న పార్టీలను ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలకు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

